లోయ్యార్గ మెటువంగనూ గేటివారల్ దరో బస్తుగా తాగ్రి, దుర్భాషలాడంగ గన్గొంటలేదా? యదెంతో విచిత్రింబో! గ్లాస్లోనుయుండంగ కా సింతతద్బిబ్బుయున్ లేక గర్భంబులో జొచ్చిక ల్లైన త్రిప్పించి, చీకాకుపుట్టించి, చిత్తంబు మార్పించి, సిగ్గెల్లపోగొట్టి, తూలింప, నాడింప, బాడింప, నేడ్పింప, నవ్వింప, నాట్యంబు గావింప గల్గేటిశక్తుల్ ప్రసాదింప నీకే తగున్ గాదె? ఆ నాడు మోమెంటులో నీమహాపంబు మాపంగ, నీదాసులన్ బోధలన్ జేయుచున్ నీదరిన్ జేర నీకుండ నూహించి, నాన్ కోపరేటర్సు బుద్ధిన్ ప్రయోగించి కిక్కింగుచేశారు. కష్టంబునొందేవు; యేమైననే మాయె? ఆ వారికర్జంబు లన్నీవు వ్యర్థంబుగా జేసి 'సిగ్గేను చూడండి' యంటూ నిధాలంజి కొట్టేవు, ప్రఖ్యాతిగాంచేవు; స్వర్గాప్తి వర్ణింపనెంచంగ యంతంబులేనట్టి గ్రంథంబు గా వింపగావచ్చునో యమ్మ! నాకట్టి సామర్థ్యమున్ లేక చాలింతునమ్మా! భువిన్, కాకినాడా పురీవాసునై, పైడిపాలిశ్యగోత్రుండనై, శ్రేల్గ వంశుండనై, శ్రీజగన్నాధపుత్రుండనై, సత్యనారాయణాఖ్యుండనై, నీకు హస్తాబ్జముల్ మోడ్చి దండప్రణామంబు గావించుచున్నాడనో యమ్మ! రక్షించు తల్లీ! మహాభాగు లెందెందరో గొల్చు కాదంబరీ తల్లీ! భూలోకవాసీ! మహాదేవ దేవీ! నమస్తే నమస్తే నమస్తేనమః.

---

# బాల్య స్నేహము.


డాక్టర్ అయిలపరపు వెంకటరావు.

ఆపూరు అంతపట్నంకాదు, ఆలాగని పల్లెటూరుఅందానికి వీలులేదు. అన్ని సౌకర్యాలు ఉన్నాయి. గ్రామంలో భాగ్యవంతులూ ఉన్నారు, మామూలుసంసార్లూ ఉన్నారు. భాగ్యవంతులలోకల్లా మాధవరావుగారే పేరుపొందిన వారు. ఏలాలేదన్నా సాలీనా 15 వేల రూపాయిలు వస్తాయి భూములవల్ల. దీనిలో చాలామట్టుకు స్వార్జితమే. కొద్దిగా పిత్రార్జితంకూడా ఉందికాని లేకపోలేదు. మాధవరావుగారుకూడా కలక్టరుపనిచేసి బాగా సంపాదించారు. ఉన్నది పాడుచేసుకోకుండా ఒకపిల్ల జమీందారనిపించుకుంటూన్నారు. ఆయనికి గోపాలకృష్ణారావు ఒక్కడేకొడుకు.

వీరియింటిపక్కనే చిన్నసూ్కలు పెట్టుకుని తనవృత్తిచేసుకుంటూ సంసారపక్షంగా గడుపుతూన్న వైదీకబ్రాహ్మడు శంకరశాస్త్రి. ఆయనికి కమల ఒక్కర్తె కూతురు. పిల్లమాత్రం చాలా తెలివితేటలుగలది 12 వళ్ళ బాలాకుమార్తె. ఆమెచక్కదనంగూర్చి పేజీలుపేజీలు వర్ణించేకంటె ఒక్కమాటతో సర్వాంగసుందరి అంటే చాలు. ప్రస్తుతపు నవనాగరికత అంత అబ్బకపోయినా తెలివితేటలు సహజసౌందర్యం కలదిఅగుటచేత ప్రతీవ్యక్తి హృదయం ఆకర్షింపగలిగేది. అటువంటప్పుడు చిన్నప్పటినుంచి యింటిపక్కనే ఉండి చాలాచనువుగా అరమరలేకుండా మసులుతూన్న కృష్ణారావు హృదయం

554

స్వాధీనం చేసుకుందంటే మరేమివింత కనబడదు. రానురాను వయసు ముదురుతూన్న కొద్దీ ఈచనువంతా ప్రేమక్రింద పరిణమించింది. కృష్ణారావు అప్పటికి బియ్యే ప్యాసయి I. C. S. లో సీటుకి దరఖాస్తుపెట్టి ఎదురుచూస్తూన్నాడు.



ఆరోజు సాయంత్రం కమలా కృష్ణారావులు వాళ్ళతోటలో కులాసాగా కబుర్లుచెప్పుకుంటూ ఆనంద సాగరములో మునిగి తేల్తూంన్నారు ఈ సమయంములో ఇంగ్లండునుంచి I.C.S కి సీటు వచ్చినటు తెలిసింది. కృష్ణారావుకి ఒకవేపు ఆనందం ఒకవేపు కమలనువిడిచి నాలుగేళ్లు ఏలాగఉండగలనాఅనిక్షిలలో చిస్తూన్నాడు. అంతికమల బాలకృష్ణా ఏమిటిఆలోచిస్తూన్నావు ఆకాగితమేమిటిఅనిఅడిగింది ఏమీలేదు కమలా నాకు I.C.S సీటువచ్చినది రేపుబయలుదేరాలి దానిగురించే ఆలోచిస్తూన్నాను అన్నాడుకృష్ణ కృష్ణానిన్నువిడిచి నేనుండగలనా అంది బిక్కమొగంవేసి కమల కమలా నువ్వుధైర్యంముగాఉండు 4 ఏళ్లు నాలుగుఘుడియలలాగ కాలక్షేపంచేసివచ్చినిన్నే తప్పక పెళ్లాడుతాను అంతవరకు కొంచముఓపిక పట్టాలి అన్నాడు మరికొంతమాట్లాడుకున్న తరవాత ఇళ్ళకివెళ్ళిపోయేరు

దినాలు తిరిగిపోతున్నాయి మాసాలు మాయమవుతున్నాయి కమలకి పదమూడో ఏడొచ్చింది. ఇంట్లో పిల్లవివాహప్రయత్నం జరుగుతూన్నాయి. ఒకనాడు శాస్త్రిగారు మాధవరావుగారితో పిల్లపెళ్ళివిషయమై ఆలోచించడానికి వచ్చాడు. మాధవరావుగారూ వీరూ చాలాసేపు ఇష్టాగోష్ఠి సలిపినతర్వాత మాటొచ్చి అయ్యా ఈ యేడు మాపిల్లదానికి పెళ్ళిచెయ్యాలనుకుంటున్నానండి. కాని సాగలేదని అనుకుంటూన్నాను. తమరు దయతో తమసాయం ఏదేనా చేస్తే ఈ గండం గడుస్తుందని ఆలోచిస్తున్నానండి." అని తనసోది వెళ్ళబోసుకున్నాడు. మాధవరావుగారు అసలు మంచిమనిషి పరోపకారి. కాబట్టి "మీరు సంబంధం సెటిలుచేసుకోండి మీ కెందుకు లోపం లేకుండా పెళ్ళి జరిపించే పూచీ నాది" అన్నారు. "అయ్యా మీలాంటివారు ఇంకా భూమిమీద ఉండబట్టే ప్రపంచంలో అన్నోదకాలు కలుగుతున్నాయి. అమలాపురంలో ఒకసంబంధం ఉందండి. కాని రెండోపెళ్ళివాడు కొంచం ఆస్తిమాత్రం ఉంది. ఆయనకి ఇవ్వాలనుకుంటున్నానండి" అన్నాడు శాస్త్రులుగారు. "ఆవిషయాలతో మాకేమీపనిలేదు ఏదో ఒకటి నిశ్చయించుకుంటే నాసాయం చేస్తాను. పెద్దలు అన్నింటికి "సముద్రులు ఇలాయి మంవచ్చిన సంబంధం నిశ్చయించుకోండి" అనేసారు. వారుచేసిన సాయానికి సంతోషపడుతూ ఇంటికివెళ్ళి తన గృహలక్ష్మియైన కనకమ్మగారితో ఈవిషయం చెప్పి కమలను పిలచి సంగతంతా చెప్పేసరికి "నాన్నగారూ నాకీసంబంధం వద్దు" అంది. మమ్మా మరెవరేనా నీకు వచ్చారా" అన్నాడు తండ్రి. "కృష్ణారావు బావని పెళ్ళాడు తాను నాన్నగారూ" అనేసరికి "ఆ...ఆ...ఏమిటి ఇతరశాఖవాణ్ణా పెళ్ళాడతావు బాగుబాగు. నోరుముయ్యి. దీనికేం తెలుసునండి. ఆఅమలాపురం సంబంధం రైటుచేసేయండి" అంది. కనకమ్మగారు. సరేనని మనిషిని పంపి వాళ్ళని రప్పించి ఏదోవిధంగా మాధవరావుగారి సాయంవల్ల పెళ్ళిఅయిందని పించారు.

కొన్నాళ్ళకి కనకమ్మగారికి జబ్బు ప్రారంభించింది. ఆజబ్బేదో ఏడాక్టర్లు పోల్చలేకపోయేరు. నానరాకట ప్రాణబోకట" అన్నారు ఎవరు చెప్పగలరు ఏకాలానికి ఏది జరగనుందో. కనకమ్మగారి జబ్బులోనే కమల రజస్వల. ఎప్పుడో ఒకప్పుడు కార్యంచేసి దిగబెట్టాలనుకుంటూన్నారు. యింతలో తల్లి జబ్బుఎక్కువయింది. ఎన్ని మందులిచ్చినా కిరెక్కడంలేదు. శాయశక్తులా తంటాలు పడుతున్నారు. ఎన్నితంటాలు పడితే మాత్రం ఏంలాభం రోగానికంటె మందుహెచ్చు గలంకాని ప్రాణం పోయేవాడికి ఏమిపని చేస్తుంది. పాపం ఒకనాడురాత్రి కనకమ్మగారు అందరిని వదిలి స్వర్గస్తురాలయింది ఇంట్లో కమల ఒంటరి అయిపోయింది.

పాపం మాధవరావుగారు మాత్రం ఏంచెయ్యగలరు. చెయ్యవలసినంత సాయం చేసేరు. శాస్త్రిగార్ని ఓదార్చి, "అయ్యా విచారిస్తే లాభంలేదు. గతించినదాని కోసం ఈలాగ విచారిస్తేమాత్రం ఏంలాభం ఏదోపిల్లకి కార్యం అయిందనిపించేసి తమరు మావద్దర ఉండిపోతే మీకు గడవకపోదు." అని యింటికిపోయే

వో చెప్పబోతూండగా పోస్టుజవాను శాస్త్రి గారికి ఉత్తరం యిచ్చిపోయేడు. అదిచూచి శాస్త్రిగారు కొయ్యఅయిపోయేరు. ఏమిటాఅని ఉత్తరం మాధవరావుగారు చూసేసరికి ఇంకే ముంది కమలభర్త పోయినట్టు రాసుంది. కమల గతి ఏంకావాలి. తల్లాలేదు, కట్టుకున్న భర్తా చనిపోయేడు. తండ్రి బీదస్థితి. యింక కమలకి దిక్కెవ్వరు. అనాధరక్షకుడు, ఆర్తత్రాణపరాయణుడు, లీలామానుష విగ్రహుండు అయిన శ్రీకృష్ణపరమాత్మ తప్ప మరెవ్వరు ఆమెదుఃఖము ను పోగొట్టలేరు. ఈప్రపంచంలో ఉన్నస్థావర జంగమాదులలో ఏది ఆమెవిచారాన్ని ఆపలేవు సరేగదా చూచి విచారించకుండా ఉండలేవు. ఏదో దినాలు గడచిపోతున్నాయి. శాస్త్రిల్లు గారు విచారంతో కృంగి సగమయిపోయేరు. ఈలావున్నాయి పరిస్థితులు—

కొన్నాళ్ళకి కృష్ణారావు I. C. S. ప్యాసయి ఆఫ్రికా జిల్లాకి కలక్టరుగా ఎపాయింటయి తల్లి దండ్రులని చూడడానికి వచ్చాడు. కమలని పూర్తిగా మర్చిపోయేడు కాని శాస్త్రిల్లుగారి పరిస్థితులు అన్నీ వినేసరికి తాను కమలకి చేసిన వాగ్దానము జ్ఞాపకం వచ్చింది. తండ్రి తన వివాహప్రయత్నాలు చెయ్యబోతే కొద్ది రోజులు ఊరుకోమని చెప్పి డ్యూటీలో జాయిన్ అయి పోయేడు. మరి కొన్నాళ్ళకి తండ్రికి కృష్ణారావు దగ్గరనుంచి ఉత్తరంవచ్చింది.

మహారాజశ్రీ నాన్నగార్కి.. కుమారుడు నమస్కారములు చేసి వ్రాయునదేమనగా,

తమరు నాశ్రేయస్సుగోరి నాకు వివాహ మొనరింప నన్నారని తెలిసినది. నాకు మీద గ్గరగల చనువుచే ఈప్రత్యుత్తరమువ్రాయ సాహసించితిని.

నాన్నగారూ! భార్యాభర్త లిరువురకు ప్రేమలేనియెడల మరిఎన్ని సౌఖ్యములున్నను జీవితమంతా అంధకారమే కాని వేరొండు కాదు. నేను చిన్నతనమునుండి మనయింటిప్రక్కనున్న కమలను ప్రేమించితిని. మాయిరువురి మనస్సు లుఏకమైనవి. తలిదండ్రుల భయముచేత కమల అవరుని పెండ్లియాడినదేగాని మనఃపూర్వకము గా నన్నే పరిణయమాడినది. మాకు శాఖా భేదమున్నదని సంశయ ముండవచ్చును. కాని ప్రస్తుతపరిస్థిల ననుసరించి శాఖాభేదము పాటిం పనవుసరము లేదనియే నాయభిప్రాయము ఈ శాఖాభేదములు ఏపురాణమందును కానరావు మరి ఆమె వితంతువని సంశయింపవచ్చును కాని ప్రపంచకములో నున్న సాంఘిక దురాచారము లన్నియు తెలుసున్న మనమేముందంజ వేయని యెడల ఎవ్వరును సాహసించి చేయజాలరు.

కాబట్టి ఈవిషయము తమరు బాగుగ నా లోచించి మీమనఃపూర్వక అంగీకారము నొస గుదురని నమ్మియున్నాను. దోషములున్న క్షమించవలెను.

ఇట్లు,
Gopal Krishna. I.C.S.

మాధవరావుగారు ఉత్తరం చూచుకుని రెండుమూడు రోజులు బాగుగ నాలోచించి. శాస్త్రిగారిని పిలిచి కొడుకుప్రత్యుత్తరం యిచ్చేసరికి ఆయన చూచి నిర్ఘాంతపోయేరు. మాధవరావు గారు ఆయనకు అన్నివిధములా నచ్చచెప్పి ఆయ నవల్ల అంగీకారము పుచ్చుకొని కొనుకొని శుభ

మూహూర్తమునకు రమ్మని రాసేశారు. పెళ్ళికి అన్నీ సిద్ధంఅయినా వితంతువివాహం కాబట్టి పురోహితులందరు కట్టుకట్టి రావటం మానేశారు. ఆసమయానికి బాల్యస్నేహా విచ్ఛిన్నం కావడం యిష్టంలేకో భగవంతుడులాగ హరివాధథక్కుడు అకస్మాత్తుగా తటస్థించాడు. ఆయనయే ఈపెళ్ళికి పురోహిత్యం వహించి పెండ్లి సాను కూలపరిచాడు.

---

# ఆక్టింగు అడాప్షే.

నడిమింటి. గుంపస్వామి.

వేసవికాలపు చదువుల్లా ఈఆక్టింగు ఉద్యోగాలు వెలుగుతున్నాయి. ఇవి ఎప్పుడు పుడతాయో, ఎప్పుడు గిడతాయో ఎవ్వరికీ తెలీదు. అంతా అధికారిచేతులో ఉంది. ఆక్టింగుమేన్ (Acting Man) అవి వేకిఅయినా, వినయవిధేయతలతో అధికారిపాద సేవచేస్తూ, అతని (camps) లో ఐ. సి యస్ (I C. S) పని నాచరిస్తే పరిమోషంతోకూడా పెర్మనెంటు అయితీరాలన్నమాటే. అధికారికాని గట్టివాడయితే చెతికిరింద వాళ్ళసంకనాకే రన్నమాటే. ఆసమయములో రియల్ మెరిట్ (Real Merit) ఉన్నవాడే పరికాశిస్తాడు. ఆక్టింగు ఉద్యోగాలకైనా అతీతమైన శరిమదీసుకోపోతే లభ్యముగుట తటస్థించదు. దూరపుకొండలు నునుపన్నట్లు యొకడో ఒక జిల్లావాడు మూడుమాసాలు శెలవు పెడితే, మరో అయిదు జిల్లాలుదాటి అరో జిల్లాలో వసించుతూన్నవాడిని ఆక్టింగుచెయ్యమని ఉత్తర్వు. మాటలు వేరు కట్లువేరు ఆచారాలు వేరు.

దూరాభారపు ఆక్టింగులో, దగ్గర ఆక్టింగులో సంవత్సరానికి రెండుమూడు తిరికితే (ఒక్కొక్కటి నాలుగైదు మాసాలుండాలి లెండి) నా నిరుద్యోగసమస్య పరిష్కారం అవుతుంది. ఆ సుధ్యను బ్రిహ్మగారి దయవలన పోరెణ్ణెల్లు ఆక్టింగు (acting) దొరికింది. అది పూర్తిఅయిన దగ్గరనుంచీ రొటీను (Routine) వర్కులోపడి, బద్ధకానికి అగ్రస్థానం యిచ్చేసేను. నేనెప్పుడే నా ఖులాసాగా మాట్లాడితే మాకములం ముఖం యిట్టిపెట్టుకొని ఉద్యోగం సంపాయించుకోలేని మొగాళ్ళతో మాట్లాడటమేమిటి! తన వంటింట్లోకి పైటసవరించుకొంటూ దూరేశేది. ఆఖుకు మాలాంటి నిరుద్యోగులు ఆడవాళ్ళకన్న దిగువయిపోయారు గదా భగవంతుడా అని విచారిస్తారు ఆరోజు సాయంత్రిన్నే బయులుదేరి నూఫ్రెండు (Friend) విశ్వంపూరునే వెళ్ళి అక్కడేమైనా ఫేటు (fate బాగుంటుందేమో అని. మావిశ్వం చాలాగౌరవంచేసి, నాదీవాలాపాల్ని యావత్తూ విని, 'రోలువచ్చి మద్దెలతో ఫిర్యాదు (Report) చేసి నట్లుందిరా బ్రిదర్" అని అనేసరికి, నాకాశ్చర్యంవేసి 'నా కేటగిరీలో నీవు కూడా చేరావా! నాయనా!" అని అనుకున్నాను.

పొల్లుభాతా కాని కొట్టేసరికి రాత్రిపడయింది. వాడికష్టాలు నేను, నాకష్టాలువాడు ఒకరి

558